



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం 26 జనవరి 2026


## ప్రైవేట్ వెంచర్‌కు అసైన్మెంట్

# భూమి రహదారేంటి...?

## కలెక్టర్ అనుమతి లేకుండానే ఎవరి అధికారంతో రోడ్డు?



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని మహమ్మదాపూర్ గ్రామ శివారులో కొనసాగుతున్న ప్రైవేట్ వెంచర్ అభివృద్ధి కోసం ప్రభుత్వ అసైన్మెంట్ భూముల నుంచే ప్రధాన రహదారి ఏర్పాటు చేయడం చర్చకు దారి తీసింది. అసైన్మెంట్ చట్ట నిబంధనలకు విరుద్ధంగా జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండానే రహదారి నిర్మాణం ఎలా జరిగిందన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.పట్ట భూమిలో నిర్మాణాలు వివాదం రహదారిపైనేవెంచర్‌లో విల్లా నిర్మాణాలు జరుగుతున్న భూమి మహ్మదాపూర్ గ్రామ పరిధిలోని పట్ట భూమేనని

మిగతా 2 లో..

# వైద్యులు సమయపాలన పాటించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట మండల కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ( సిహెచ్ సీ) లోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు.



మిగతా 2 లో..






## జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఘనంగా పాపనాశ వ్రత మహోత్సవం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

### ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



సంగారెడ్డి మండలం ఫసల్ వాది జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఆదివారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. రథసప్తమిని పురస్కరించుకొని 1,671 మంది మహిళలతో భారీస్థాయిలో పాపనాశ వ్రతాన్ని నిర్వహించారు. మహేశ్వర శర్మ సిద్ధాంతి పర్యవేక్షణలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీపిసిసి జనరల్ సెక్రటరీ

మిగతా 2 లో..

## అర్బన్ ఫారెస్ట్ పార్క్ పనులను సందర్శించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ సబ్ కలెక్టర్

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని జుక్కల్ శివారులో గల అర్బన్ ఫారెస్ట్ అభివృద్ధి పనులను సందర్శించిన అర్బన్ ఫారెస్ట్ పార్క్ పనులను సందర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య నారాయణపేట సబ్ కలెక్టర్ ఉమా హారతి ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ నాయకులు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ప్రైవేట్ వెంచర్‌కు అసైన్మెంట్ భూమి రహదారేంటి..?

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వాహకులు చెబుతున్నప్పటికీ, ఆ వెంచర్‌కు వెళ్లే ప్రధాన రహదారి మాత్రం ప్రభుత్వ అసైన్మెంట్ భూముల గుండా వెళ్లడం వివాదానికి కారణమైంది.సర్వే నంబర్లతో రహదారి వివరాలు ఈ వెంచర్‌కు వెళ్లేందుకు కోనాపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 180 పరిధిలో ఉన్న అసైన్మెంట్ భూముల నుంచే 40 ఫీట్ల వెడల్పుతో,సుమారు 820 మీటర్ల పొడవుతో సీసీ రహదారి నిర్మించారు.ఈ రహదారి ఇరువైపులా కూడా ప్రభుత్వ అసైన్మెంట్ కింద రైతులకు కేటాయించిన భూములు ఉండడం గమనార్హం.

నీటిపారుదల శాఖ కుంటపై రోడ్డు ఈ రహదారి ప్రారంభ ప్రాంతంలో నీటిపారుదల శాఖ పరిధిలోని నీటి నిల్వ కుంట (చెరువు/కుంట) ఉండగా, దాని మీదుగా సీసీ రోడ్డు వేసి కొంత భాగాన్ని పూడ్చివేశారని ఆరోపణలు ఉన్నాయి. నీటి నిల్వ కుంటలు ప్రజా అవసరాల కోసమేనని, ప్రైవేట్ వెంచర్లకు మార్గాలుగా వినియోగించరాదన్న నిబంధనలను పూర్తిగా విస్మరించారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఫార్మేషన్ ప్రైవేట్ లబ్ధి 2023 సంవత్సరంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం ద్వారా ఈ మార్గానికి రోడ్డు ఫార్మేషన్ చేసినట్టు రికార్డులు ఉన్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. ప్రజల ఉపాధి, గ్రామ అవసరాల కోసం రూపొందించిన ప్రభుత్వ పథకాన్ని ప్రైవేట్ వెంచర్ అభివృద్ధికి ఉపయోగించారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అధికారుల అనుమతులపై సందేహాలు వెంచర్ నిర్వాహకులు మాత్రం గ్రామపంచాయతీ పాలకవర్గం, తహసిల్దార్ కార్యాలయం,రెవెన్యూ శాఖ,నీటిపారుదల శాఖ అనుమతులు తీసుకున్నామని చెబుతున్నారు.కానీ అసైన్మెంట్ చట్టం ప్రకారం ప్రభుత్వ అసైన్మెంట్ భూమిని ఇతర వినియోగానికి ఇవ్వాలంటే జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరి. గ్రామపంచాయతీ తహసిల్దార్ స్థానిక శాఖల అధికారులు గానీ అసైన్మెంట్ భూమిని ప్రైవేట్ వ్యక్తులు లేదా వెంచర్లకు వినియోగించేందుకు అనుమతి ఇచ్చే అధికారం లేదని చట్టం స్పష్టంగా చెబుతోంది.

అసైన్మెంట్ చట్టానికి విరుద్ధమైన వినియోగం అసైన్మెంట్ భూములను పరిశ్రమల కోసం, సేవా కార్యక్రమాలు నిర్వహించే ట్రస్టుల కోసం, ప్రజాప్రయోజనాల కోసం, రైతుల అవసరాల కోసం మాత్రమే వినియోగించాల్సి ఉంటుంది. ప్రైవేట్ వెంచర్ల అభివృద్ధి కోసం రహదారులు వేసుకోవడం చట్టవిరుద్ధమని న్యాయ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒకవేళ వినియోగం అవసరమైతే జిల్లా కలెక్టర్ ద్వారా ప్రత్యేక ఉత్తర్వులు తప్పనిసరి. ఎవరి ఆదేశాలతో రోడ్డు? ఈ మొత్తం వ్యవహారంలో ఎవరి సూచనలతో రహదారి వేసారు? ఎవరు అనుమతులు ఇచ్చారు? కలెక్టర్ అనుమతి లేకుండానే పనులు ఎలా కొనసాగాయి? అన్న ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానాలు లేవు. సమగ్ర విచారణ కోరుతున్న రైతులు

ఈ అంశంపై జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని సమగ్ర విచారణ చేపట్టాలని, అసైన్మెంట్ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని, నిర్లక్ష్యం వహిస్తే ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# వైద్యులు సమయపాలన పాటించాలి





(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...వైద్యులు , సిబ్బంది సమయపాలన పాటించాలని, మందులన్నీ అందుబాటులో ఉండాలన్నారు.రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఘనంగా పాపనాశ వ్రత మహోత్సవం

(మొదటి పేజీ తరువాయి..)

తోపాజి అనంత కిషన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పాపాలను హరింపజేసే ఈ వ్రతం లోక కళ్యాణార్థం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మారుమోగింది.



# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..



.గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు .జిల్లా కేంద్రంలోని పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఆదివారం జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి లతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని, స్టేజి,మైకూ, పార్కింగ్,సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ,త్రాగు నీరు, విద్యుత్,శకటాల ప్రదర్శన,వందన సమర్పణ,ఉపన్యాసం ,చివరగా ముగింపు వరకు వీక్షకులకు, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు ఉన్నారు.

# ఇద్దరు మెడికల్ ఉద్యోగులపై వేటు

**ఒకరు సస్పెండ్,ఒకరికి షోకాజు నోటీస్**

**వైద్య విధుల్లో నిర్లక్ష్యం చేసినందుకు సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్**

**విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు**

**--- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.....

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను హెచ్చరించారు.ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ దవాఖాన లో పబ్లిక్ హెల్త్ డయాగ్నటిక్ ల్యాబ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రభుత్వ దవాఖాన లో ఉన్న పబ్లిక్ హెల్త్ డయగ్నటిక్ లాబొరేటరీలో ఇద్దరి ఉద్యోగులు గైర్హాజర్ అయినట్లు కలెక్టర్ తనిఖీ లో రుజువైనందున ల్యాబ్ టెక్నీషియన్ ను సస్పెండ్ చేశారు. ల్యాబ్ మేనేజర్ కు షోకాజ్ నోటీసులు అందించారు.ఎవరైనా ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యం చేస్తే, సమయ పాలన పాటించకపోతే చర్యలు తప్పవన్నారు.



# బిఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

## మాజీ ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి పిలుపు



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

ఆదివారం సదాశివపేట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బి ఆర్ఎస్ నాయకులు మాజీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుని మున్సిపల్ పీఠం కైవసం చేసుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ అబద్దాలను ఇంటింటా ప్రచారం చేస్తామని ప్రజలను నమ్మించి కాంగ్రెస్ మోసం చేసిందని ఆయన అన్నారు. 26 వార్డులకు గాను 11 మంది అభ్యర్థుల పేర్లు ఆదివారం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం బి ఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్ , బీసీ సెల్ ప్రెసిడెంట్ సున్నం కిరణ్ యువత అధ్యక్షులు నాని, శాంత్ కుమార్ , పెద్ద గౌడ్ ,ముంగిటి రాజేందర్ , మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అంజయ్య, మక్సూద్ హుస్సేన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అక్బర్ హుస్సేన్ టిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఆత్మకూరు నాగేష్ తదితరులు పాల్గొన్నారు .వార్డ్ 1 పణికృష్ణ . 4 నసీరుద్దీన్. 7 విద్యాసాగర్ రెడ్డి .9 బేగరి ప్రశాంత్ 11 వైద్యం భవన్ 12 చీల స్వరూప మల్లన్న 13 విశాలి నాగరాజ్. 16 చింతా గోపాల్. 21 మోబిన్ మోహియోద్దీన్. 24 కలీం పటేల్. 26 అపర్ణ శివరాజ్ పాటిల్.

# నిరంతరం ప్రజాసేవలోనే ఉంటా



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

ఆదివారం సదాశివపేట మున్సిపాలిటీ దీ=ా పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను ఖరారు చేసిన సందర్భంగా 26 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా అవకాశం కల్పించినందుకు అపర్ణ శివరాజ్ పాటిల్ మాజీ మంత్రివర్యులు హరీష్ రావు కి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కి, సదాశివపేట మున్సిపల్ అబ్జర్వర్ మఠం బిక్షపతికి, మరియు సదాశివపేట 26 వార్డ్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు, నిరంతరం ప్రజా సేవలో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె అన్నారు. అనంతరం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అన్మిశెట్టి మల్లేశం మాట్లాడుతూ అత్యధిక మెజార్టీతో అపర్ణ శివరాజ్ పాటిల్ ని గెలిపిస్తామని తెలియజేశారు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ గతంలో రెండుసార్లు మున్సిపల్ కౌన్సిలర్ గా మరియు గత ఒక సంవత్సరం మున్సిపల్ చైర్మన్ గా అవకాశం ఇచ్చారు ఐదు కోట్లరూపాయలతో సదాశివపేటను చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయడం జరిగింది, 26వ వార్డు ప్రజలకు రుణపడి ఉంటానని, వార్డు ను మరింత అభివృద్ధి దశలోకి తీసుకెళ్తానన్నారు. అనంతరం వార్డు ప్రజలు అపర్ణ పాటిల్ గారిని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలోగందిగా రాజు, అన్మిశెట్టిజయప్రకాశ్,బస్వారాజ్,వీరమహేందర్,వీరన,వాసు,సుక్కు,రాచప్ప, విశ్వనాథం, సర్వేశ్వర్, న తీ ష్ , రే వ న వ్వ , ప్ర వీ ణ్ , న ం గ వే ం ష్ నానిపాల్గొన్నారు.

# సరస్వతీ దేవి మండపంలో కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం డివిజన్ పరిధిలో వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి మండపాన్ని ఆదివారం రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... చదువుల తల్లి సరస్వతీ దేవి కృపాకటాక్షాలు అందరికీ సిద్ధించాలని ఆకాంక్షించారు. విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను మండప నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, లక్కన్ సింగ్, ప్రవీణ్ రెడ్డి, జితేందర్, ఉమాకాంత్, భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా శివ స్వాముల రథోత్సవం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి పట్టణంలో శివస్వాముల రథోత్సవం సంగారెడ్డి పి ఆర్ పల్లి చౌరస్తా నుంచి పాత బస్టాండ్ సమీపంలో సోమేశ్వర వాడ శివాలయం వరకు ఘనంగా జరిగింది. రథోత్సవంలో ఆట పాటలతో, భజన కీర్తనల మధ్య వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, మల్లేశం స్వామి, రాజు గురు స్వామి, శ్రీశైలం గురుస్వామి, యాదగిరి గురు స్వామి, కొండాపూర్ అర్చక పురోహితులు మడుపతి అడివయ్య, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలలో రూ.90 వేలతో షెడ్డు నిర్మాణం

**కొండాపూర్ మేజర్ న్యూస్**

ప్రభుత్వ ఉపాధ్యాయుల సూచన మేరకు ముందుకు వచ్చిన దాతలుదమల్లేపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అవసరాల దృష్ట్యా ప్రభుత్వ ఉపాధ్యాయుల సూచన మేరకు రూ.90,000 (తొంభై వేల) రూపాయల వ్యయంతో షెడ్డు నిర్మాణం పూర్తి చేశారు.ఈ షెడ్డు నిర్మాణానికి గ్రామానికి చెందిన దాతలు శ్రీ ఆయిల్ రెడ్డి గారు, శ్రీమతి నాగరాణి గారు, శ్రీ నరసింహారెడ్డి గారు ఆర్థిక సహాయం అందించి ఆదర్శంగా నిలిచారు.వర్షాకాలం, ఎండాకాలంలో విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేలా ఈ షెడ్డు నిర్మాణం చేపట్టడం పట్ల గ్రామస్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు

# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ ఆశిరెడ్డి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



రేజింతల్ గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీలో భాగంగా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘం సిఏ మరియు డ్వాక్రా సంఘం సభ్యులు గ్రామ సర్పంచ్ గడిల ఆశ్ రెడ్డి గ్రామ ఉప సర్పంచ్ ముక్క గళ్ళ అశోక్ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు మల్కయ్య యాదయ్య చిన్న పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంతో పేద ప్రజల ఆరోగ్యాలకు పెద్దపీట

## ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి

## బాలాజీ నగర్ లో శుభకర ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**జిన్నారం మేజర్ న్యూస్:**
పేద ప్రజల ఆరోగ్యాలకు పెద్దపీటవేస్తూ ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం బాలాజీ నగర్ లో శుభకర ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది శిబిరంలో పాల్గొన్న రోగులకు బీపీ , షుగర్ , థైరాయిడ్ ఈసీజీ , వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా పేదల ఆరోగ్యానికి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్న ఆసుపత్రి బృందాన్ని అభినందించారు. కార్పొరేట్ వైద్య సేవలను శిబిరంలో ఉచితంగా అందిస్తున్నారని పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానికులు దమ్మయ్య నాయుడు, సందీప్ రెడ్డి , శ్రీహరి , రాజు , మల్లేష్ , ఆసుపత్రి డాక్టర్ రమేష్, వైద్య బృందం, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాల వైపు యువత ముందడుగు

## రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి



**జిన్నారం మేజర్ న్యూస్:**
యువత స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడం అభినందనీయమని రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలో బొల్లారానికి చెందిన సురేష్ రాజు నూతనంగా ఏర్పాటుచేసిన ఫుడ్ కోర్టును రాష్ట్ర కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువత స్వశక్తితో ఉపాధి అవకాశాలను సృష్టించుకుంటూ ముందుకెళ్లడం అభినందించదగ్గ విషయం అన్నారు. దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ సాకేత్ వర్మ ఫుడ్ కోర్ట్ నిర్వాహకుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, పవన్, యువజన నాయకులు ప్రవీణ్ రెడ్డి, కార్మిక నాయకులు లఖన్ సింగ్, ఆటో యూనియన్ నాయకులు నాగి రెడ్డి, సురేష్, జితేందేర్, ధర్మేందర్, నిర్వాహకులు పాల్గొన్నారు.

# స్కౌట్ అండ్ గైడ్ స్కార్ఫ్‌ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని వెంకటాపూర్ చౌరస్తా దగ్గర గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల మరియు కళాశాలలో ఆదివారం స్కౌట్ అండ్ గైడ్ స్కార్ఫ్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతి అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యన భోజనం చేసి విద్యార్థులతో కలిసి ముచ్చటించారు ఈ కార్యక్రమంలో వారి వెంట విద్యార్థులు ఉపాధ్యాయులు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఐదు లక్షలతో ప్రాథమిక పాఠశాల సమస్యలు పరిష్కరిస్తా

## ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్



**జిన్నారం మేజర్ న్యూస్:**
గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు లక్ష్మీపతి గూడెం తోపాటు చౌదరి గూడెంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఆదివారం టిఆర్ఎస్ నాయకులు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండ రమాకాంత్ వార్డు ప్రజలతో ఆదివారం సమావేశమయ్యారు. వార్డులోని సమస్యల పరిష్కారానికి సంపూర్ణంగా సహకరిస్తానే స్థానికులకు హామీ ఇచ్చారు.ఈ మేరకు ప్రాథమిక పాఠశాల భావన మరమ్మతులు అదేవిధంగా బాలికలు, సిబ్బంది కోసం మరుగుదొడ్ల నిర్మాణానికి, శిథిలావస్థకు చేరిన మరుగుదొడ్ల మరమ్మత్తులకు 5 లక్షల రూపాయలతో బాగు చేస్తానని స్థానికులకు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ హామీ ఇచ్చారు. ఈ మేరకు సమస్యల పరిష్కారానికి సంబంధించి పాంప్లెట్లను స్థానిక నాయకులతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కృష్ణ, రమేష్ , నర్సింలు , గ్రామస్తులు , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ఓటు హక్కుపై ర్యాలీ ప్రతిజ్ఞ



**జిన్నారం మేజర్ న్యూస్:**
జిన్నారం మున్సిపల్ కేంద్రంలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అధికారులు, విద్యార్థులు, యువకులు ఓటు హక్కు వినియోగంపై ప్ల కార్డులు ప్రదర్శిస్తూ ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్ మాట్లాడుతూ... జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఓటరు దినోత్సవ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యం కల్పించిన ఓటు హక్కు ఎంతో విలువైనది అన్నారు. ఒక్క ఓటు సమాజ మార్పునకు దోహదం చేస్తుందన్నారు. అలసత్వంతో ఓటు వేయకపోతే ప్రశ్నించే హక్కు కోల్పోతామని ఒక్క ఓటు అభ్యర్థుల గెలుపోవటములను నిర్ణయిస్తుందని వివరించారు. కార్యక్రమంలో రెవెన్యూ , వైద్య ఆరోగ్యశాఖ , విద్యార్థులు , యువకులు , పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**
నిరుపేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయమని అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. శ్రీ వేద మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ మరియు జ్యోతి ఫార్మసీ డా వెంకట రెడ్డి ఆధ్వర్యంలో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని భారత్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, కొల్లూరు చంద్రకళ గోపాల్, సీనియర్ నాయకులు ఆసిఫ్, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, శ్రీ వేద మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ సిబ్బంది,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంఘాల సభ్యులు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

## ...ఎమ్మెల్యే సంజీవరెడ్డి మహిళ సంఘాల జాతర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రవీణ్య సబ్ కలెక్టర్ ఉమా హారతి





**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంలో భాగంగ వారికి స్వయం సహాయక సంఘాలు ద్వారా రుణాలను ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంలో భాగంగా ఆదివారం స్వయం సహాయక సంఘా సభ్యుల ఉత్పత్తుల ప్రదర్శన మరియు విక్రయల బాగంగా మహిళా సంఘాల జాతర కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య నా,ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి అన నంతరం పట్టణంలోని గ్రంధాలయాన్ని సందర్శించి గ్రంధాలయం సమస్యల పట్ల మరియు సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ అధికారులు, ఐకెపి అధికారులు మహిళా సంఘాల సభ్యులు మున్సిపల్ నాయకులు కార్యకర్తలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించాలి




## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి,మేజర్ న్యూస్ ప్రతినిధి....**

యువతే దేశ భవిష్యత్తు అని, ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు హక్కు వినియోగం కీలకమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సంగారెడ్డి స్థానిక ఐబీ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు విద్యార్థులు, అధికారులు, కళాకారులు, ఉద్యోగులు, యువత తదితరులతో పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు, ఓటు వినియోగం ఎంత కీలకమో ప్రజలకు అవగాహన కల్పించేం దుకే జాతీయ ఓటరుదినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. సక్రమమైన ఓటరు జాబితాతోనే పారదర్శక ఎన్నికలు సాధ్యమవుతాయని, అప్పుడే సరైన నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఉంటుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ విషయమై చుట్టుపక్కల వారిలో అవగాహన కల్పించడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం కేవలం 50 నుంచి 60 శాతం వరకు మాత్రమే ఉందని, అర్బన్ ఓటర్లలో ఓటు హక్కు వినియోగంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా బీఎల్ఓలు, విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, సులభంగా వినియోగించుకునేలా అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. మంచి నాయకత్వాన్ని ఎన్నుకునేలా ఓటు వేయాలని, ప్రతి ఎన్నికలోనూ ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించి దేశ అభివృద్ధి, భవిష్యత్తుకు దోహదపడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, పారదర్శక ప్రజాస్వామ్యానికి ఓటు వేయడం తప్పనిసరి అని అన్నారు. మొట్టమొదటిసారి ఓటు హక్కు వినియోగించుకునే అనుభూతి ఎంతో గొప్పదని అన్నారు. యువతే దేశ భవిష్యత్తుకు పునాది అని, ఓటు ఒక వజ్రాయుధంలాంటిదని తెలిపారు. ఓటు హక్కును వినియోగించుకొని తమకు నచ్చిన నాయకున్ని ఎన్నుకోవాలని యువతకు సూచించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రంగోలి పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ జ్యోతి, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు, అఖిలేష్ రెడ్డి,రామాచారి,జగదీష్, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేందర్, డీఎం అండ్ హెచ్వో వసంత్ రావు, తహసిల్దార్, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు






# మన ఓటే మన వజ్రాయుధం

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన రాయికోడ్ లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నాడు తహశీల్దార్ కార్యాలయం నుంచి అధికారులు,పలువురు నాయకులు,ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు ఓటు హక్కు మన జన్మ హక్కు,సక్రమంగా ఓటు హక్కును వినియోగించుకో సరైన నాయకుడిని ఎన్నుకో అంటూ నినాదాలు చేస్తూ వీరభద్రేశ్వర కమన్ వద్ద ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు,ఈ సందర్భంగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్,ఏఎస్సై యాదగిరి,నాయకులు మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,మన ఒక్క ఓటు సమాజం మార్పుకు ఎంతో దోహదం చేస్తుందని,అలసత్వంతో నా ఒక్క ఓటు వేయకపోతే ఏమవుతుంది అనుకుంటే ప్రశ్నించే హక్కు కోల్పోతావు అలాగే ఒక్క ఓటు అభ్యర్థుల గెలుపోటములు నిర్ణయిస్తుంది కాబట్టి 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలని అలాగే తమ ఓటు హక్కును ఎన్నికల్లో మందు సీసాకు,పచ్చ నోటుకు అమ్ముకోకుండా అందరూ ఒక వజ్రాయుధం లాంటి ఓటును సక్రమంగా వేయాలని తెలిపారు.

# స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**



ముత్తంగి డివిజన్ పరిధిలోని వెలిమెలలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతరలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, కొమరయ్య, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, అంజయ్య యాదవ్, రాజ్ కుమార్, సీనియర్ నాయకులు, కురుమ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నామకరణం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారికి ఆశీర్వదించిన మండల నాయకులు

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని సిరూర్ గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్ గారి కుమార్తె తొట్టెల కార్యక్రమం ఆదివారం నాడు సిరూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈయొక్క శుభ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు ఈయొక్క కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ యుత్ అధ్యక్షుడు సయ్యద్ బాసిత్ పటేల్, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, నాయకులు జ్ఞానేశ్వర్, విట్టల్, ఖాజా పటేల్, అంబదాస్, ఖదీర్, శేఖర్, మరియు బంధుమిత్రులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు అనంతరం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు



# జీపీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం న్యాంతాబాద్ గ్రామంలో రూ.20లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఆదివారం నాడు జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు భూమి పూజ చేసి పనులను డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ తోకలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు ఎంతగానో అభివృద్ధి చెందడం జరిగాయని గుర్తు చేశారు. అందుకు ప్రజా ప్రభుత్వంలో కూడా గ్రామాలు మరింతగా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం నిధులు నిధులు మంజూరు చేసి గ్రామాలను అభివృద్ధి బాటలో నిలుపాలన్నారు. అలాగే న్యాంతాబాద్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నర్సింహ్మా రెడ్డి, అధికారులు, సర్పంచులు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జండాఎగురవేస్తాం

**కాంగ్రెస్ పార్టీ లో వివిధ పార్టీల నాయకులు చేరిక..**
**కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన..**
**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి..**



**దుబ్బాక మేజర్ న్యూస్...**
దుబ్బాక లో బీ ఆర్ ఎస్ పార్టీని లేకుండా చేస్తామని ప్రజలు బి అర్ ఎస్ పార్టీ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మీద విశ్వాసం కోల్పోయారని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం రోజున స్థానిక దుబ్బాక సిఎస్ఆర్ క్యాంప్ ఆఫీసులో దుబ్బాక మున్సిపాలిటీ చేర్వాపూర్ 6 వార్డుకు చెందిన బిఆర్ఎస్ నాయకులు పిట్ల స్వామి తో పాటు 100 మంది యువకులతో దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక మున్సిపాలిటీలో ప్రత్యేక దృష్టి సారిస్తానని దుబ్బాక అభివృద్ధి పై ఇప్పటికి కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని అనేక నిధులు ప్రభుత్వ పథకాల విషయం లో స్పెషల్ గా చూడాల్సిన అవసరం ఉందని వారు సూచించినట్లు ఆయన తెలిపారు. దుబ్బాక లో కాంగ్రెస్ పార్టీ దిన దిన అభివృద్ధి చెందుతుందన్నారు.వచ్చే మున్సిపాలిటీ ఎన్నికలలో 20 వార్డులలో కచ్చితంగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తామని అన్నారు. ప్రతి గడపకు మన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను వివరించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షులు నర్మెట యేసు రెడ్డి ఉపాధ్యక్షులు దుబ్బాక పర్శ రాములు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట్ స్వామి గౌడ్ రేకులకుంట మల్లన్న డైరెక్టర్ బాస మధు తాజా మాజీ సర్పంచ్లు గడిల జనార్దన్ రెడ్డి సద్ది రాజిరెడ్డి కిసాన్ సేల్ జిల్లా నాయకులు మల్లు గారి రామచంద్ర రెడ్డి మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ నరేందర్ ఐరేని సాయి తేజ గౌడ్ సిరిసిల్ల నరేష్ సత్తు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# కోరిన కోరికలు తీరుస్తున్న శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి.....

## ఒగ్గు కళాకారుడు నర్రా సతీష్ యాదవ్

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**
భక్తుల కోరిన కోరికలు తీరుస్తూ అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉన్న కుకునూరుపల్లి శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవారు ఒగ్గు కళాకారుడు నర్రా సతీష్ యాదవ్ అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని ఆదివారం మిత్ర బృందం సభ్యులతో కలిసి అమ్మవారు దర్శించుకున్నాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే ప్రసిద్ధికి కుకునూరుపల్లి శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవారు గత సంవత్సరంలో శ్రీరేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట రోజున ఒగ్గు కథ బృందంతో కలిసి అమ్మవారి కథను చెప్పడం జరిగింది అమ్మవారిని దర్శించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు.ప్రజలందరినీ ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఎల్లప్పుడూ అమ్మవారు దీవెనలు ఉంటాయన్నారు. ఆయన వెంట ఒగ్గు కళాకారుల మిత్రబృందం ఉన్నారు.



# మందాపురం శ్రీ పార్వతీ పరమేశ్వర దేవస్థానం

**కొండాపూర్ మేజర్ న్యూస్**
మందాపురం గ్రామంలోని శ్రీ పార్వతీ పరమేశ్వర దేవస్థానం ధర్మకర్తగా సేవలందించిన శ్రీ పరమేశ్వర స్వామి మృతి చెందారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరుకుంటూ గ్రామ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు సద్దాం ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, పరమేశ్వర స్వామి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# 16వజాతీయ ఓటరు దినోత్సవ అవగాహన ర్యాలీ.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**




వట్టిపల్లి మండలంలో కేంద్రంలో నేడు 16వ జాతీయ ఓటరు దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించినారు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు కావాలని డిప్యూటీతహసిల్దార్ చంద్రశేఖర్ కోరినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్ తో పాటు గ్రామ పెద్దలు ,యువకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

**జిన్నారం మేజర్ న్యూస్**
జిన్నారం మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ మార్పులపర్వం జోరుగా ప్రారంభమైంది.ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. జిన్నారం గులాబీ గడ్డ కంచుకోటలో మరోసారి టిఆర్ఎస్ జండా రెపరెపలాడించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. టిఆర్ఎస్ లో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యుడు కంది ప్రవీణ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర యువత నాయకులు, సీనియర్ నాయకులు వెంకటేశం గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, రమేష్ , శ్రీకాంత్ గౌడ్ , నరసింహారెడ్డి , బ్రహ్మేంద్ర గౌడ్ , నర్సింగ్ రావు , మల్లేష్ , నర్సింగ్ రావు, శేఖర్ , తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయి

## -ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:** క్రీడలు యువత శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసులు, ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఇర్కోడు గ్రామ శివారులోని గుట్టల్లో జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి మౌంటెన్ బైక్ సైక్లింగ్ పోటీలకు ఎంపిక చేసేందుకు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైక్లింగ్ వంటి క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రీడల వల్ల క్రమశిక్షణ, సమయపాలన, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ కమిటీ చైర్మన్ మ్యాక్స్ వెల్ ట్రావర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగపల్లి వెంకటనర్సయ్య, మార్క రామదాసు గౌడ్, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గట్టు మల్లికార్జున స్వామి దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక.....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**




మండలంలోని కొండాపూర్ గ్రామంలో గల శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవస్థానం నూతన చైర్మన్ గా భీమగోని సాగర్ గౌడ్, వైస్ చైర్మన్ గా జాటో నరసింహ, జాటోత్ రవి, డైరెక్టర్లుగా ధరావత్ దీప్లా నాయక్, నాగవత్ రాజేష్, గడిపే నరేష్, ధరావత్ రాజు, కోడం యాదగిరి, గుగులోతు రవీందర్, పెట్టుగడి రవి, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి దేవస్థానం నూతన పాలకవర్గంగా ఎన్నుకున్నందుకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేవస్థానం అభివృద్ధి కోసం గ్రామ ప్రజల సహకారంతో తమ వంతు కృషి చేస్తామని అన్నారు. శ్రీ గట్టు మల్లికార్జున స్వామి దేవస్థాన అభివృద్ధి కోసం గ్రామస్తులు ప్రతి ఒక్కరు భాగస్వాములే అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కొండాపూర్, దుబ్బ తండ, హనుమ తండ గ్రామాల సర్పంచ్ లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నిర్మాణానికి స్థల పరిశీలన....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూర్ మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించే గ్రామపంచాయతీ భవనానికి స్థలాన్ని పరిశీలించి చదును చేసినట్లు మద్దూరు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నర్సాయ పల్లి సర్పంచ్ శనిగరం సత్యనారాయణ ,ఆదివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ నూతన భవనానికి కావలసినంత స్థలం లేకపోవడంతో భవనం పక్కనే ఉన్న స్థలం వారితో మాట్లాడి తీసుకొని. చదును చేసినట్లు ఆయన తెలిపారు. త్వరలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,తో పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంతెన భరత్ రెడ్డి, వార్డు సభ్యులు రాగుల బాల్ నర్సయ్య, చల్ల సంతోష్ రెడ్డి, దొప్ప కిషన్, చింతల కావ్య సాయి, పోతుగంటి విజయ, ముస్త్యాల గీత ,గ్రామస్తులు పాతూరి జితేందర్ రెడ్డి, శనిగారం కనకయ్య, బసవరాజు రామకృష్ణ, నర్సింలు, డీలర్ బాధల్, తదితరులు పాల్గొన్నారు.



# తోటి స్నేహితునికి ఆర్థిక సహాయం

**మర్కుక్ మేజర్ న్యూస్:**

మండలం లోనిపాములపర్తి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బోయిని రాజు కుటుంబాన్ని ఆదివారం 2004 – 2005 సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు పరామర్శించి 70 000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు, ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మా మిత్రుడు రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న సందర్భంగా వారికి అండగా మిత్రులం వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని రాబోయే కాలంలో మా మిత్రులు అందరికి ఒకరికి ఒకరం అండగా ఉంటామని అన్నారు, ఇటీవల పూర్వ విద్యార్థుల సమావేశంలో మేమందరం కలిసి ఒక నిర్ణయానికి రావడం జరిగిందని అందరి కష్టసుఖాల్లో పాలు పంచుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు కాగా మిత్రునికి ఆపదలో సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులను గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో పాతూరు మాజీ సర్పంచ్ అరుణ నర్సింలు,సీనియర్ నాయకులు తండా స్వామి,పాములపర్తి కరుణాకర్, హైమద్,రాజు,కనకయ్య,రవి, గచ్చు భాయ్ నరేష్ గౌడ్, నర్సింలు,ప్రభాకర్,కనకరాజు, పూర్వ విద్యార్థులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# సాగు నీటిని తొందరగా విడుదల చేయాలి

**-పంటలు ఎండిపోతున్నాయి**

**-మాచాపూర్, సీతారాంపల్లి గ్రామాల రైతుల ఆవేదన**



మల్లన్న సాగర్ నుండి కాలువల ద్వారా వచ్చే నీటిని తొందరగా విడుదల చేయాలని మాచాపూర్, సీతారాంపల్లి గ్రామాల రైతులు కోరారు. ఆదివారం తమ గ్రామాలకు నీటిని విడుదల చేయాలని కోరుతూ గ్రామంలోని పోలాలు, చెరువులు, కాలువల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా నిర్మించిన మల్లన్న సాగర్ ద్వార హాసన్ మీరాపూర్, దమ్మచెరువు, చింతమడక గ్రామాల నుండి వచ్చే సిక్స్ అర్ కాలువ నీటిని సంబంధిత అధికారులు తొందరగా విడుదల చేసి చేరువులు, కుంటలు నింపాలని ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగి వరినాట్లు వేసి నెల రోజులు గడుస్తున్న ఇంత వరకు నీటిని విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. వెంటనే నీటిని విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# యువత క్రీడల్లో రాణించాలి

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**




యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని మల్యాల గ్రామ సర్పంచ్ దోతి రఘు అన్నారు. ఆదివారం నారాయణరావుపేట మండలం మల్యాల గ్రామంలో గ్రామ యూత్ సభ్యులకు వాలీబాల్ కిట్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక వ్యాయామం తో ఫిట్నెస్ రావడం జరుగుతుందని, క్రీడలలో రాణించడం వల్ల ఉద్యోగ అవకాశాలు కూడా ఎక్కువగా లభిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.


# పవర్ సేవింగ్ వీధిలైట్ల ఏర్పాటు....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మండలంలోని జాలపల్లి గ్రామంలో విద్యుత్ వినియోగం ఆదా చేసేందుకు గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్ పవర్ సేవింగ్ సోలార్ వీధిలైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉన్నా లేకున్నా సూర్య అస్తమయానికి వీధి దీపాలు ఆనై సూర్యోదయానికి ముందు ఆఫ్ అవుతాయని తెలిపారు. ఇది కేవలం పట్టణాలు మున్సిపాలిటీలో మాత్రమే అమలు చేస్తున్న ఆటో సెన్సింగ్ పద్ధతిని గ్రామంలో అమర్చడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా గ్రామపంచాయతీ లో విద్యుత్ ఆదా చేయడం జరుగుతుందన్నారు. వీధి దీపాలు అమర్చడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్ నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.












## ప్రజా వ్యవస్థలో అభివృద్ధి చేయండి... విమర్శలొద్దు..!

### ఆరు గ్యారెంటీలు అమలు ఊసేలేదు..?

### సంక్షేమం మరిచి... నోటీసుంటూ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్రు..!

### గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



ఆడలేక పాత గజ్జలన్నట్టు కుంటి సాకులు చెబుతూ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలు అమలు చేయడం మరచారని రాయిపల్లి (డి) గ్రామ సర్పంచ్, మండల యువత అద్యక్షుడు గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న హరీష్ రావుకు, నేడు కేటీఆర్ కు నోటీస్ లు ఇవ్వడం ప్రభుత్వ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం కోసం 14 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రం సాధించి, ప్రజల కొరిక మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదేనని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం సీట్ విచారణలు, అక్రమ అరెస్టులని, నాడు పంచాయతీ ఎన్నికల్లో కేటీఆర్ కు నోటీసులు, నేడు మున్సిపాలిటీ ఎన్నికల్లో హరీష్ రావు, కేటీఆర్ కు నోటీసులా..? అని ఆధారాలు లేని కేసులకు, కాలేశ్వరం ప్రాజెక్టు, ఫార్ములా ఈబిరెస్ లో నోటీస్ ఇచ్చారని, మున్సిపాలిటీ ఎన్నికలను కాంగ్రెస్ సర్కార్ డైవర్ట్ చేస్తుందని, పాలన గాలికి వదిలేసి ప్రజల దృష్టిని మల్లించడానికి చేస్తున్న కక్ష సాదింపు రాజకీయాలని రైతు భరోసా ఊసే లేదని మండిపడ్డారు.

## వైభవంగా భరతముని ఆరాధనోత్సవాలు

- ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు
- వైభవంగా నాట్యసంగీత వేడుకలు
- భక్తి భావంతో కళా ప్రదర్శనలు
- ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో భారతీయ సాంస్కృతిక నాట్యశాస్త్ర పితామహుడు భరతముని ఆరాధనోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన స్వర మహతి కళా పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు భక్తులు, కళాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగిరి, సిద్ధేశ్వరానందగిరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. హైదరాబాద్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులు, కళాకారులు భరతమునిని స్మరించుకుంటూ భారతీయ శాస్త్రీయ నృత్య, సంగీత కళలను భక్తి భావంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రదర్శించారు. భరతనాట్యంతో పాటు ఇతర సాంప్రదాయ కళారూపాలను ఆవిష్కరిస్తూ నాట్యశాస్త్రంలోని ఆంగిక, వాచిక, సాత్విక, ఆహార్య అభినయాలను కళాకారులు సుందరంగా ప్రదర్శించారు. చిన్నారులు చేసిన లయాత్మక నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. అన్నమయ్య సంకీర్తనలు, శ్రీ వేంకటేశ్వర స్వామి కీర్తనలు, శాస్త్రీయ సంగీత స్వరాలతో ఆశ్రమ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో ప్రతిధ్వనించింది. ఈ కార్యక్రమంలో ధనశ్రీ మఠాధిపతి వీరేశ్వర శివాచార్య , రాజయోగ ఆశ్రమ పీఠాధిపతి రాజయ్య స్వామి, జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, గ్రామ సర్పంచ్ రాజు, హాజరై కళాకారులను ఘనంగా సన్మానించారు. ప్రముఖ సంగీత కళాకారులు ఆదిత్య కిరణ్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొని వేడుకలను ఏర్పాట్లు చేశారు.



# జీతభత్యం కోసమే ఎమ్మెల్యే గిరి.

**గజ్వేల్ ప్రజలని నట్టేట ముంచిన గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ .**

**సిద్దిపేట జిల్లా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుమ్ముకుంట నర్సారెడ్డి ,...**



**గజ్వేల్ మేజర్ న్యూస్.**

సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న ఎమ్మెల్యే కేసీఆర్ బిఆర్ఎస్ హయాంలో...

సిద్దిపేట, చింతమడకకు నిధుల వరద జీతభత్యాల కోసమే ఎమ్మెల్యే గిరి పట్టుకొని వేలాడుతున్న కేసీఆర్ కాంగ్రెస్ కు అండగా నిలిస్తేనే గజ్వేల్ అభివృద్ధి సాధ్యం గజ్వేల్ అభివృద్ధికి నిధులు ఇస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ముంపు బాధితుల సమస్యలను పరిష్కరిస్తాం సవతి తల్లి ప్రేమ చూపిస్తూ గజ్వేల్ ప్రజల సొమ్మును అప్పనంగా మేస్తున్న ఎమ్మెల్యే కెసిఆర్ పదవి పట్టుకొని వేలాడుతుండడం సిగ్గుచేటని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో జెండా పండుగ నిర్వహించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అండగా నిలిచి ఆశీర్వదించాలని, తద్వారా గజ్వేల్ అభివృద్ధి సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. అందుకు భిన్నంగా కెసిఆర్ కు ఓటు వేస్తే సిద్దిపేటలో మాత్రమే అభివృద్ధి జరుగుతుందని, గత ప్రభుత్వ హయాంలో గజ్వేల్ పై సవతి తల్లి ప్రేమ చూపించిన ఆయన సిద్దిపేట, చింతమడకకు నిధుల వరద బాధించినట్లు విమర్శించారు. ముఖ్యంగా గత రెండేళ్లుగా ఇక్కడి ప్రజలకు కేసీఆర్ అందుబాటులో ఉండకపోగా, సిద్దిపేట పెత్తనం ఏమిటని నిలదీశారు. అయితే కెసిఆర్ ను చూపించాలని ప్రచారానికి వచ్చే బిఆర్ఎస్ నేతలను ప్రజలు నిలదీయాలని, ఇక్కడి సమస్యలను పట్టించుకోని ఆయన మనకు ఎందుకని నిలదీశారు. ఈ ప్రాంత నేతలపై నమ్మకం లేకనే కెసిఆర్ పక్క నియోజకవర్గం నుండి ఇన్చార్జిలను దిగుమతి చేస్తుండగా, ఇక్కడి నేతలు ఆత్మను చంపుకొని వారికి దాసోహం అవుతున్నట్లు చెప్పారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి ఆశీర్వదించాలని, అయితే సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అడిగినన్ని నిధులు ఇస్తుండగా, కెసిఆర్, హరీష్ రావులు నట్టేట ముంచిన నిర్వాసితుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందని తెలిపారు. అభివృద్ధికి వేల కోట్లు మంజూరి చేసినట్లు చెప్తున్న కెసిఆర్ తొత్తులకు ముంపు బాధితుల సమస్యలు, ప్రజల ఇబ్బందులు కనిపించడం లేదని వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు అంక్షా రెడ్డి, గజ్వేల్ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి, సర్పంచులు ఛానరెడ్డి కర్ణాకర్ ఆమెరందర్ పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శిలు మొనగారి రాజు, నక్క రాములు గౌడ్, నేతలు నాయిని యాదగిరి, సమీర్, అజహార్, సయ్యద్ మతిన్, నక్క రేగొండ గౌడ్, ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్, గుంటుకు శ్రీనివాస్, గాడిపల్లి శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, మూత్రజపల్లి సత్తయ్య, నరేష్, నంగునూరి సత్యనారాయణ, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు క్రీడలో రాణించాలి

**...క్రీడాలో గెలుపు ఓటమిలు సహజం**

**...దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి...**



తోగుట,క్రీడాలో గెలుపు ఓటము లు సహజమని,దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి,అన్నారు ఆదివారం రోజున మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలొ దుబ్బాక ఆత్మకమిటీ చైర్మెన్ సర్పంచ్ గాంధారి లత నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలోగత 15 రోజులగ జరుతున్న దుబ్బాక నియెజికవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సభకి అయన ముఖ్యదిగా హాజరై గెలుపొందిన మొదటి బుహుమతి దౌల్తాబాద్ కు బహుమతి 20వేల రూపాయలు, రెండవ బహుమతి లింగాపుర్ కీ బహుమతి 10000 అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులతోపాటు క్రీడాలో రాణించాలని, యువకులు విద్యతో పాటు క్రీడల పై దృష్టి సారించాలని, ఆరోగ్యవంతంగా ఉంటరాన్నారు,ఈ కార్యక్రమంలొ దుబ్బాక ఆత్మకమిటీ చైర్మెన్,లింగాపూర్ సర్పంచ్ గాందారి లత నరేందర్ రెడ్డి,సర్పంచ్ పాగల శోభ కొండల్ దౌల్తాబాద్ సర్పంచ్ అనురాధ రమేష్ రెడ్డి,రమేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, నాయకులు మైపాల్ రెడ్డి, వెంకటేశం, భూపాల్ నిరంజన్ రెడ్డి, కిష్టయ్య, కృష్ణ గౌడ్, భరత్, తదితరు పాల్గొన్నారు...

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**మర్కుక్ మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన బొమ్మని రాజమ్మ( 65) , రామిడ్ల నర్సయ్య (75) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందారు. ఆదివారం బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ , బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట చేబర్తి సర్పంచ్ ర్యాకం యాదగిరి ,చేబర్తి మాజీ సర్పంచ్ అశోక్ ,మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి,నాయకులు టప్ప రాజు,దయాకర్,ద్యాకం బాలనర్సయ్య, గ్రామస్థులు, తదితరులు ఉన్నారు.

# రథసప్తమి సందర్భంగా..విద్యార్థుల సూర్య నమస్కారాలు.

**రామాయంపేట మేజర్ న్యూస్**




రామాయంపేట,స్థానిక కళాశాల మైదానంలో ఆయుష్ శాఖ యోగ శిక్షకులు మద్దెల భరత్ ఆధ్వర్యంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యుని రథం దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం వైపుకు పయనం ప్రారంభించే రోజు రథసప్తమి. దక్షిణాయనంలో మందగతిలో పయనించే భాస్కరుడు ఉత్తరాయణ ప్రారంభం నుంచి క్రమక్రమంగా తీక్షణమైన కిరణాలతో ప్రకాశిస్తాడు. కావున ఈ రోజున సూర్య నమస్కారాలు చేయడం వలన ఆరోగ్యం పెంపొందించుకోవడంతో పాటు ఆధ్యాత్మిక బలం చేకూరుస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ సూర్య నమస్కారాలు ప్రతిరోజూ చేయాలని కోరారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామిరెడ్డి, పుట్టి శ్రీనివాస్, మధునాల స్వామి, నవీన్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు.

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**



రథసప్తమి పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఆర్ఎస్ఎస్. పాఠశాల ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా శారీరత్ ప్రముఖ భోల మనోజ్ కుమార్ రథసప్తమి గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సామూహిక సూర్య నమస్కారాలు చేశారు. విద్యార్థులు పెద్దలు సామూహికంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి. సీతారామారావు. రవివర్మ మధు సతీష్ గౌడ్ శ్రీనివాస్ . అధిక సంఖ్యలో స్వయం సేవకులు విద్యార్థులు పాల్గొన్నారు..

# సేవాలాల్ మహారాజ్ వార్షికోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని షౌకత్ పల్లి గ్రామంలో ఫిబ్రవరి 1 జరిగే జగదంబ సేవాలాల్ మహారాజ్ వార్షికోత్సవానికి కార్యక్రమానికి హాజరు కావాలని ఆదివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ సునీత బాబు,ఉప్ప సర్పంచ్ సూర రాములు,లాల్య నాయక్, సూర్య నాయక్, రాజు నాయక్, జైపాల్ నాయక్, నరేష్ నాయక్, నసీరుద్దీన్, చింతల స్వామి, పంజా మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ తిరుమల నాథ స్వామి కళ్యాణ మహోత్సవం.

**స్వామివారి కల్యాణానికి పట్టు వస్త్రాలను సమర్పించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు...**
**జాతరను పర్యవేక్షించిన తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్..**



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ తిరుమల స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. తిరుమల స్వామిఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల స్వామి ఆలయానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఆలయ అభివృద్ధికి పాటుపడతామని తెలిపారు. ఆ స్వామివారి కృపతో నియోజవర్గ మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నామన్నారు.

అనంతరం జాతర లో జానపద కళాకారుడు వల్లపు స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జానపద కళాకారుల నృత్య ప్రదర్శన సందర్శించారు. కళాకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని వారికి హామీ ఇచ్చారు. తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, బ్రహ్మోత్సవాలకు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాకులు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చల్మెడ జాతరలో పోలీస్ భద్రత ప్రతిష్టంగా ఏర్పాటు చేసామన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ ప్రాంగణం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జాతరకు వచ్చిన భక్తులు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ కు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి రవికుమార్, ఆలయ కమిటీ చైర్మన్ అక్క పల్లి రామిరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, డైరెక్టర్లు బాజా రమేష్,రాజిరెడ్డి,తుమ్మల రమేష్,ఎల్లాగౌడ్,కాకి రాజయ్య,లక్ష్మి,తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,సత్యనారాయణ రెడ్డి, గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం, ఉప సర్పంచ్ ఆకుల మహేందర్,మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, కోనాపూర్ సర్పంచ్ వెంకట్ రెడ్డి , మాజీపట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్,పంజా మహేందర్,సుప్రభాత రావు, లింగం గౌడ్,దేమే యాదగిరి,శ్రీనివాస్ నాయక్, మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ, చింతల స్వామి,రంగరాజ కిషన్,వినోద్ నాయక్,లక్ష్మణ్ గౌడ్,మధుసూదన్ రెడ్డి, సామల మహేష్,వై వెంకటేశం,అబ్బా రెడ్డి, అందే స్వామి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చిత్తారమ్మ బ్రహ్మోత్సవాల్లో..ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్.

**రామాయంపేట, మేజర్ న్యూస్**



పట్టణంలోని చిత్తారమ్మ బ్రహ్మోత్సవాల్లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. రెండు రోజులుగా జరుగుతున్న వేడుకల్లో భాగంగా ఆదివారం నాడాయన చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిలకు ఆలయ కమిటీ పూర్ణకుంభ స్వాగతం పలికింది. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేలను సగర సంగం ఆధ్వర్యంలో సత్కరించారు. దీనిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సరాఫ్ యాదగిరి, గజవాడ నాగరాజు,రమేష్ రెడ్డి, చింతల స్వామి లు ఉన్నారు.

## ఆయుష్ శాఖ యోగా శిక్షణ

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేటలోని స్థానిక కళాశాల మైదానంలో ఆయుష్ శాఖ యోగ శిక్షకులు మద్దెల భరత్ ఆధ్వర్యంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యుని రథం దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం వైపుకు పయనం ప్రారంభించే రోజు రథసప్తమి. దక్షిణాయనంలో మందగతిలో పయనించే భాస్కరుడు ఉత్తరాయణ ప్రారంభం నుంచి క్రమక్రమంగా తీక్షణమైన కిరణాలతో ప్రకాశిస్తాడు. కావున ఈ రోజున సూర్య నమస్కారాలు చేయడం వలన ఆరోగ్యం పెంపొందించుకోవడంతో పాటు ఆధ్యాత్మిక బలం చేకూరుస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ సూర్య నమస్కారాలు ప్రతిరోజూ చేయాలని కోరారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామిరెడ్డి, పుట్టి శ్రీనివాస్, మధునాల స్వామి, నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్‌కు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేటమండలం రాంపూర్ గ్రామం మీదుగా బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరుతూ గ్రామస్థులు కామారెడ్డి డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. రాంపూర్ నుంచి సిద్దిపేట, భూంపల్లి చౌరస్తా, దుబ్బాక వరకు బస్సులు నడపాలని వారు విన్నవించారు. గతంలో నడిచిన బస్సు సర్వీసులు నిలిచిపోవడంతో విద్యార్థులు, నిత్యం ప్రయాణించే వారు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. డిపో మేనేజర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండలాభివృద్ధికి సహకరిస్తాం.. ఎమ్మెల్యే రోహిత్ రావు..

**రామాయంపేట మేజర్ న్యూస్**




నిజాంపేట మండల అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ ట్రేడర్స్ షాపును ప్రారంభించారు. మండల అభివృద్ధికి దుకాణ సముదాయాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోపరేటర్ కనకరాజు,మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి, రామ్ చందర్ నాయక్,నసీరుద్దీన్,పంజా మహేందర్,కొమ్మట సత్యనారాయణ,చింతల స్వామి,సామల మహేష్,రమేష్,వై వెంకటేశం, లింగం గౌడ్,మధుసూదన్ రెడ్డి, రవీందర్ రెడ్డి,ఉప సర్పంచ్ సూరా రాములు, బాబు నాయక్, సూర్య నాయక్, అందే స్వామి, వినోద్ నాయక్ శ్రీనివాస్, నాయక్, బోయిని చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ జాతరలో మహా అన్నదానం..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ తిరుమల స్వామి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నదాన వితరణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం తిరుమల స్వామి జాతర బ్రహ్మోత్సవాలలోమొదటిరోజు స్వామివారిని దర్శించుకున్న భక్తులందరికీ దాతల సహకారంతో అన్నదాన ప్రసాదాన్ని అందిస్తామని తెలిపారు. ఈ అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించిన భక్తులకు స్వామివారి కృప ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅన్నదాన వితరణ కమిటీ సభ్యులు సుధా మల్లేశం,గందె లింగమూర్తి, చేర్వీరాల విజయ్ కుమార్, చీకోటి వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

